EENADU Telugu Newspaper Dated - 13.1.2015


# ఈనాడు
## తమిళనాడు

మంగళవారం 13 జనవరి 2015 12 పేజీలు




కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

## లయోలాలో 'బిజినెస్ సమిట్-2015'

**చెన్నై, న్యూస్‌టుడే:** లయోలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(లిబా) సోమవారం 'ఇన్‌జఫా'(ఇండియా-న్యూజిలాండ్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్)తో సంయుక్తంగా బిజినెస్ సమిట్-2015' నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లిబా సంచాలకులు మరియాసలెత్‌తో పాటు ఉన్నత ప్రతినిధులు ఫ్రాన్సిస్ జయపతి, న్యూజీలాండ్‌కు చెందిన కామన్వెల్త్ ఫౌండేషన్ మాజీ గవర్నర్ ఆనంద్ సత్యానంద్, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి జేకే దాదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిబా ప్రతినిధులు మాట్లాడుతూ.. మేనేజిమెంట్ ఇనిస్టిట్యూట్‌గా దేశంలో తమ సంస్థ ఖ్యాతి గడించిందన్నారు. బిజినెస్ ఎడ్యూకేషన్, ట్రేడ్ ఇన్వేస్టెమెంట్, ఐటీ, సాఫ్ట్‌వేర్, టెక్నాలజీ, ఫుడ్ ప్రోసెసింగ్, పాల ఉత్పత్తులు, విజ్ఞాన శాస్త్రం, ఆరోగ్య, సాంస్కృతిక, కళలు, క్రీడలు, పర్యాటక వంటి పలు రంగాలకు చెందిన ముఖ్యాంశాలను చర్చించటానికి గాను సదస్సు నిర్వహించటం జరిగిందని లయోలా వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి.